**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20-06-2018.**

# <u>భర్త వేధింపుల కేసులో నిందితునకు జైలు మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని అజిత్ సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో 2014వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.124/2014 సెక్షన్ 498-ఎ, 306 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ అజిత్ సింగ్ నగర్‌కు చెందిన చినిగినీడు విజయబాబు(27)కు ఈ రోజు అనగా ది.20.06.2018న మహిళా సెషన్స్ జడ్జి కోర్టువారు నిందితునకు 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, యనమలకుదురుకు చెందిన చినిగినీడు జ్యోతి(26)తో విజయవాడ అజిత్ సింగ్ నగర్‌కు చెందిన చినిగినీడు విజయబాబుకు 2010వ సంవత్సరంలో పెద్దల సమక్షంలో వివాహం జరిగినది వీరికి ఇద్దరు మగ పిల్లలు సంతానం పెళ్ళి అయిన కొంత కాలం వరకు విజయబాబు తన భార్యను బాగుగానే చూచుకున్నాడు. ఆ తరువాత వీరు బ్రతుకుతెరువు నిమిత్తం కృష్ణ జిల్లా, మైలవరం వెళ్ళి అక్కడ కూలి పనులు చేసి జీవిస్తుండగా తన భర్త అయిన విజయబాబు ఒక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తాగుడుకు అలవాటు పడి తన భార్య అయిన జ్యోతిని ప్రతి రోజు కొట్టడం తిట్టడం చేయగా మైలవరం నుండి తిరిగి సింగ్ నగర్ వచ్చిన తరువాత కూడా తనను హింసించుచుండగా, ది.08.05.2014వ తేదిన జ్యోతి రెండవ కుమారునికి జ్యోతి తల్లి గారైన రాజామణి తన మనుమడికి క్రొత్త బట్టలు తీసుకుని వచ్చి ఇచ్చి వెళ్ళిపోయిన తరువాత విజయబాబు తన భార్య అయిన జ్యోతితో గొడవపడి శారిరకంగా మానసింకంగా హింసించుటవలన మనస్తాపం చెంది రాత్రి 9.00 గంటల సమయంలో ఇంటిలో ఉన్నటువంటి కిరోసిన్ వంటిమీద పోసుకుని నిప్పంటించుకోవడం జరిగింది. ఈ క్రమంలో చుట్టు ప్రక్కల వారు కాలిన గాయాలతో ఉన్న జ్యోతిని 108లో విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్‌లో జాయిన్ చేయగా చికిత్స పోందుతూ ది.24.05.2014వ తేది జ్యోతి మృతి చెందడం జరిగింది. ఈ నేపథ్యంలొ తన తల్లి అయిన రాజామణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్ సింగ్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ అజిత్ సింగ్ నగర్‌కు చెందిన చినిగినీడు విజయబాబు(27)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, సి.ఎమ్.ఎస్ ఎ.ఎస్.ఐ శ్రీ ఆనంద్ కుమార్ గారు, 20 మంది సాక్షులను ప్రవేశ పెట్టగా వారిని విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, ది.20.06.2018న మహిళా సెషన్స్ జడ్జి శ్రీమతి ఎమ్.బబిత గారు నిందితునకు 10 సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమాన విధించడం జరిగింది.

---xx---